



# దేవునికి జీవితకాల పరిచర్య

**మోయాపే - ఫిజి**

మోయాపే ప్రతిరోజూ సూర్యోదయంతో పాటు మేల్కొంటాడు. 77 ఏళ్ల వయసులో కూడా, అతని ఉదయం దినచర్య అలాగే ఉంటుంది: తెల్లవారకముందే నేలపై పాదాలు మోపి, దేవునికి ప్రార్థన చేసిన , తర్వాత నేరుగా తన డెస్క్ వైపు వెళతాడు. “నేను పనిలో ముందుగా ఉండటానికి ఇష్టపడతాను,” “నా ఉత్తమ సమయాలకు దేవుడే అర్హుడు.”అని అతను నవ్వుతూ చెప్పాడు.

మోయాపే ఫిజిద్వీపం లోని ‘రా ‘ అనే కఠినమైన సముద్ర తీరంలో పెరిగాడు. అతని తండ్రి, చర్చి పాస్టర్, అతనికి చేపల వలలను మరమ్మత్తు చేయడం, చర్చి నేలను ఊడ్చడం, చర్చి నేలను కడిగి తుడవటం మరియు ప్రతి ఇరుగు పొరుగువారిని పేరు పెట్టి పలకరించడం నేర్పించాడు.

“నాన్న ప్రజలకు సేవ చేయడం నేను చూశాను” “నేను నా జీవితాన్ని అలాగే గడపాలని అనుకున్నాను.”అని మోయాపే గుర్తుచేసుకున్నాడు.

పాఠశాల రోజులు అతన్ని “ఫుల్టన్ యూనివర్సిటీ కాలేజీకి” తీసుకెళ్లాయి, ఇది ఒక కొండప్రాంతములోఉన్న క్యాంపస్, అక్కడ ‘ఫ్రాంగిపానీ’ చెట్లు దారి వెంబడి నీడనిచ్చాయి. అతను చదువుకున్నాడు, ప్రార్థించాడు మరియు విద్యార్థిగా ప్రింట్ షాపులో బరువైన రోలర్లను నెట్టాడు. అతని వేళ్లకు సిరా రంగు అంటుకునేది. అయినను అతని మనస్సు నిరీక్షణతో నిండిఉండేది.

ఒక శుక్రవారం, అతను “సువా “చర్చి నందలి పాస్టర్ బోధించే వేదిక (పుల్పిట్) పక్కన మోకరిల్లి, సేవలో తనకు సహాయంగా ఉండే భాగస్వామి కోసం దేవుడిని అడిగాడు. ప్రభువా “నిన్ను ప్రేమించే స్త్రీని నాకు భాగస్వామిగా పంపు” అని అతను ప్రార్థించాడు . అతని ప్రార్థనకు దేవుడు జవాబిచ్చాడు. అతను “మిరి” అనే దయా హృదయము గల ప్రూఫ్ రీడర్ను వివాహం చేసుకున్నాడు, వారికి ముగ్గురు కుమార్తెలు కలిగారు. తమ కుమార్తెలను చక్కగా పెంచారు. దేవుడు ఎక్కడికి నడిపించితే, అక్కడికి వెళ్తామని మోయాప్ దంపతులు వాగ్దానం చేశారు.

“సువా” లోని ట్రాన్స్-పసిఫిక్ పబ్లిషింగ్ హౌస్‌లో వారి మొదటి నియామకం జరిగింది. మోయాప్ తెల్లవారుజామున పేపర్ను లోడ్ చేశాడు, ప్రెస్సు సర్దుబాటు చేశాడు మరియు సువార్త బుక్లెట్లు చక్కగా వరుసలలో పేర్చబడి ఉండటం చూశాడు.

మోయాప్ పాస్టర్ కావాలని కలలు కంటున్నాడని మేనేజర్ విన్నప్పుడు, ఆయన

తన తల అడ్డంగా ఊపి మీరు “ప్రెస్ తో ఉండండి,” “మీరు ముద్రించే ప్రతి పేజీ, ఏ ప్రసంగం కంటే కూడా ఎక్కువ దూరం ప్రయాణించగలదు.”అని ఆయన కోరాడు.

ఆ మాటలు మోయాప్ హృదయాన్ని స్పందింప చేశాయి. “నాలాంటి మౌనంగా ఉండే వ్యక్తి ఎప్పటికైనా నిరీక్షణను పంచుకోగలడని నేను గ్రహించాను” అని అతను చెప్పాడు. మోయాప్ ప్రింట్ షాపులో తొమ్మిది సంవత్సరాలు పనిచేశాడు. కష్టపడి పనిచేయడం వల్ల మెషినిస్ట్, ఫోర్మాన్ మరియు ఫైనాన్స్ ఆఫీసర్‌గా పదోన్నతులు లభించాయి. దేవుడు సున్నితంగా తన ప్రతి అడుగును ముందుకు నెట్టినట్లు అతనికి అనిపించింది.

1978లో, ప్రెస్‌లు మూసివేయ బడ్డాయి. యూనియన్ వారు ప్రింటింగ్ ప్లాంట్‌ను మూసివేసి, ఫుల్టన్ కాలేజీలో అకౌంట్లను నిర్వహించమని మోయాప్‌ను కోరారు. మోయాప్ కుటుంబం తమ సామాగ్రిని కొన్ని పెట్టెలలో సర్దుకుని పర్వతం పైనున్న ఫుల్టన్ కాలేజీకి వెళ్లింది. అక్కడ వారికి మరొక చక్కని క్యాంపస్ గృహము ఇస్తారని ఆశించారు. బదులుగా, లీకేజీ ఉన్న పైకప్పు మరియు పగిలిపోయిన గోడలతో కూడిన ఒక పాత కాటేజీని వారికి ఇచ్చారు. .

‘మిరి ‘ కన్నీళ్లు పెట్టుకున్నారు. “సువాకు తిరిగి వెళ్దాం,” అని ఆమె భర్తను వేడుకుంది. మోయాప్ ఆమె భుజాల చుట్టూ తన చేయి వేసి, “మనము ఇక్కడ సౌకర్యాల కొరకు లేము. ,” . “మేము ప్రభువు కోసం ఇక్కడ ఉన్నాము.”అని అతను మెల్లగా ఆమెతో చెప్పాడు.

ఆ దంపతులు ఆ కాటేజీని శుభ్రం చేసి, గోడలకు పెయింట్ వేసి, సూర్యకాంతి శుభ్రమైన గోడలపై పడేవరకు అవసరమైన మరమ్మత్తులు చేశారు. కాలక్రమేణా, వారి గృహము నాయకులు సందర్శించే అతిథి గృహంగా మారింది. “దేవుడు శిథిలమైన మన పాత ఇంటిని ఉత్తమమైనగృహంగా మార్చాడు,” అని నవ్వుతూ చెప్పడానికి ‘మిరి’ ఇష్టపడుతుంది. సంవత్సరాలు వేగంగా గడిచాయి. విద్యార్థులు సలహా కోసం వచ్చేవారు. పిల్లలు మామిడి చెట్ల కింద ఆడుకున్నారు. మరియు లెడ్జర్ పుస్తకాలు చివరి పైసా వరకు సమతుల్యం చేయబడ్డాయి.

ఒక మధ్యాహ్నం, తాహితీ నుండి ఒక పూర్వ విద్యార్థి స్టైలిష్ సూట్ ధరించి వచ్చాడు.

“నేను ఒక వ్యాపారం ప్రారంభిస్తున్నాను,” “మీరు దానిని నా కోసం నిర్వహించండి. నేను మీకు జీతం మూడు రెట్లు పెంచుతాను మరియు మీకు కారు మరియు కొత్త ఇల్లు ఇస్తాను.”అని అతను చెప్పాడు.

ఆ ప్రతిపాదన వారి ఊహకు అందనంత మెరుగైనది. కానీ మోయాప్ డబ్బు కొరకు ఆశించలేదు. “నేను పదవీ విరమణ చేసే వరకు దేవునినే సేవించాలని నేను

ఇప్పటికే ఎంపిక చేసుకున్నాను. డబ్బు దానిని మార్చదు." అని అతను సూటిగా చూస్తూ దృఢంగా చెప్పాడు. పూర్వ విద్యార్థి, నిరాశతో నిట్టూర్చాడు, తన ప్రణాళికను విరమించుకొని , మరుసటి రోజు ఫిజీ నుండి వెళ్ళిపోయాడు.

అలాంటి క్షణాలు మోయాప్ విశ్వాసాన్ని బలపరిచాయి. "ప్రతి పరీక్ష నన్ను దేవునిపై మరింత ఆధారపడేలా చేసింది," అని అతను చెప్పాడు. – తెల్లవారుజామున బ్రెడ్‌ఫ్రూట్ చెట్టు పక్కన, మధ్యాహ్నం ఖాళీ తరగతి గదిలో, మరియు సాయంత్రం తన కుటుంబంతో ఒక చిన్న కిరోసిన్ దీపం చుట్టూ చేసిన రోజువారీ ప్రార్థన అతన్ని బలపర్చింది. చివరికి, 52 సంవత్సరాల సేవ తర్వాత, మోయాప్ ,చివరిసారిగా కళాశాల సేఫ్‌ను మూసివేసి, చీకటి పడుతుండగా ఇంటికి నడిచాడు. అతను ఇప్పుడు "సువా"లో కాగితం లోడ్ చేసే వేగవంతమైన యువకుడు కాదు, కానీ అతని చిరునవ్వు విశాలంగా ఉంది. ఇంటి గుమ్మం వద్ద కుమార్తెలు మరియు మనవరాళ్ళు అతన్ని కలుసుకున్నారు ఆయన చుట్టూ గుమిగూడారు. వారు కాసావా వండుకున్నారు, కీర్తనలు పాడారు మరియు రాత్రి చాలా సేపు కథలు చెప్పుకున్నారు.

అతను యువతకు ఏ పాఠం చెబుతాడు? అతను ఆగకుండా సమాధానం చెబుతూ, తాను బాలుడిగా ఉన్నప్పుడు నేర్చుకున్న వచనాన్ని ఉటంకిస్తూ ఇలా అన్నాడు: " నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవాయందు నమ్మక ముంచుము నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము, అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును"(సామెతలు 3:5–6).

తరువాత అతను తన స్వంత సరళమైన పిలుపును జతచేస్తాడు: "ప్రతి ఉదయం, ప్రతి ఎంపికలో దేవునికి మొదటి స్థానం ఇవ్వండి . మీరు పాత కాటేజీ లో లేదా ధ్వనించే ముద్రణాలయంలో ప్రారంభించవచ్చు, కానీ మీరు ఉండాల్సిన చోటకు ఆయన మిమ్మల్ని ఖచ్చితంగా తీసుకువెళతాడు."

సూర్యుడు 'రా' సముద్ర తీరం మీద అస్తమిస్తాడు, ఆకాశాన్ని నారింజ మరియు బంగారు రంగులో చిత్రిస్తాడు. రేపు, మొదటి కోడి కూసే ముందు, మోయాపే మళ్ళీ మేల్కొంటాడు ఎప్పటిలాగే, తనను నడిపించిన దేవుని కోసం పనిలో మొదటి స్థానంలో ఉండటానికి సిద్ధంగా ఉంటాడు.

2000 మొదటి త్రిమాసం యొక్క పదమూడవ సబ్బాతు కానుకలతో కొంత భాగం ఫుల్టన్ అడ్వెంటిస్ట్ కాలేజ్ యూనివర్సిటీ లైబ్రరీని విస్తరించడానికి సహాయపడింది. సోలమన్ దీవులు మరియు వనువాటులోని పిల్లల ఆరోగ్య ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చే ఈ త్రైమాసికంలో మీ పదమూడవ సబ్బాత్ సమర్పణకు ధన్యవాదాలు.

మోయాపే వూలోలోవా తన సాక్ష్యమును మైకా తుయిమాకు చెప్పెను